క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జబర్దస్త్ టీం

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లెలో వెలసిన లక్ష్మీనరసింహస్వామిని సోమవారం జబర్దస్త్ టీం దర్శించుకున్నారు. ఆలయ పూజారి పెంచలయ్యస్వామి వారితో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. జబర్దస్త్ టీం చిట్టిబాబు, సినీ హాస్యనటుడు సుమన్‌శెట్టి, సినీ నటి గీతాసింగ్‌లు స్వామి వారిని దర్శించుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ విశిష్టత, ప్రాముఖ్యతను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

కలసపాడు : మాఘమాసం ప్రత్యేకతను పురస్కరించుకుని సోమవారం మండలంలోని తెల్లపాడు గ్రామంలో త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంతో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ అధ్యక్షుడు ఎ.రమేష్, సభ్యులు శివ, సుభాషిణి, వెంకటేష్, లీలా, నారాయణ, భాగ్యము, పుల్లమ్మ, ఖాదర్, శేఖర్ పాల్గొన్నారు.

రేపు సామూహిక అక్షరాభ్యాసం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీలోని సరస్వతీ విద్యామందిరం ఆవరణలో సరస్వతీదేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా బుధవారం ఉదయం 8.30 గంటలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గణపతి హోమం, సరస్వతి మంత్ర ప్రయుక్త గాయత్రి హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పిస్తారని పేర్కొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

చాపాడు : మండలంలోని అయ్యవారిపల్లె లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్ బీ తెలిపారు. గ్రామంలోని హైస్కూల్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ప్రత్యేక వైద్య నిపుణులతో అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

పశువైద్యాధికారి మునెయ్యకు ఏడీఏగా పదోన్నతి

ఖాజీపేట : ఏటూరు పశువైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ మునెయ్యకు పదోన్నతి లభించింది. పశువైద్యశాఖ ఏడీఏగా పదోన్నతి లభించింది. యర్రగుంట్ల ఏడీఏగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఖాజీపేట పశుసంవర్ధక శాఖ ఏడీఏ ఇటీవలే బదిలీపై వెళ్లారు. తిరుపతి జిల్లా పాపనాయుడు పేట ఏడీఏగా పనిచేస్తున్న డాక్టర్ ఐ. మురళీ ని ఖాజీపేట ఏడీఏగా బదిలీ చేశారు.

బాధ్యతల స్వీకరణ

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠం మండల తహసీల్దారుగా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. వారం రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా శివరామన్ బ్రహ్మంగారిమఠం తహసీల్దారుగా విధుల్లో చేరారు. అనంతరం ఈయనను జిల్లా అధికారులు జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేశారు. ఈయన స్థానంలో ముద్దనూరు మండల తహసీల్దారుగా పని చేస్తున్న శ్రీనివాసులును బ్రహ్మంగారిమఠం తహసీల్దారుగా బదిలీ చేశారు. ఈ మేరకూ బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

రామమునిరెడ్డికి పృచ్ఛకులుగా ఆహ్వానం

ప్రొద్దుటూరు : కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం బోడెమ్మనూరు జెడ్పీ హైస్కూల్‌లో ఈనెల 17న బోడెమ్మనూరు ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అష్టావధానం నిర్వహించనున్నారు. తిరుపతికి చెందిన ఉప్పలదడియం భరత శర్మ అష్టావధానం చేయనుండగా, పృచ్ఛకులుగా పాల్గొనాలని నిర్వాహకులు ప్రొద్దుటూరుకు చెందిన విద్వాన్ డాక్టర్ మూలె రామమునిరెడ్డికి ఆహ్వానం పంపారు.

నేడు సమావేశం

గోపవరం : మండలంలోని బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో మంగళవారం ఉదయం 8.30 గంటలకు బద్వేలు పట్టణంలోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరవుతున్నట్లు తెలిపారు.

అభినందన

పోరుమామిళ్ల : కర్నూలులో నిర్వహించిన సూపర్ సెవెన్ క్రికెట్ చాంపియన్ పోటీల్లో పోరుమామిళ్ల సెయింట్ ఆంటోనీస్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నేషనల్స్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎంకయినట్లు ప్రిన్సిపల్ చిత్తా సునంద తెలిపారు. సోమవారం ఇద్దరు విద్యార్థులు చరణ్‌తేజ్, గురుదీప్‌లను జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌ను అభినందించి సత్కరించారు.

చెప్పినవన్నీ చేసిన సీఎంను ఆదరించండి

- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి
- రూ.5కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, భూమి పూజ


బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన పథకాలన్నింటినీ అమలు చేశారు. ఆయనను అందరూ అభిమానించి, ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మండలంలో సోమవారం రూ.5కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. కొన్నింటికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో పచ్చ చొక్కాల వారికే పథకాలు అందాయని ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉంటే చాలు.. కుల, మత, పార్టీలకతీతంగా పథకాలను అందించారని కొనియాడారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా సీఎం వైఎస్ జగన్ మహిళల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేస్తున్నారని తెలిపారు. ఒక్క చేయూత పథకం కింద నాలుగేళ్లలో ఒక్కో మహిళ ఖాతాలో రూ.75వేలు జమ అయిందన్నారు. రైతులకు.. రైతు భరోసాతో పాటు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేస్తున్నారని అన్నారు. గతంలో మైదుకూరు ప్రాంతంలో పసుపు, ఉల్లి పంటలను కొనుగోలు చేశామని, ప్రస్తుతం జొన్న కొనుగోలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

మండలంలోని అన్నలూరు పంచాయతీలో సోమవారం రూ.5 కోట్లకుపైగా విలువ చేసే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కొన్నింటికి భూమి పూజ చేశారు. రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.6.75 లక్షలతో నిర్మించిన మసీదు ప్రహరీని ప్రారంభించారు. అన్నలూరు–ఖాజీపేట మండలం సన్నపల్లె వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అన్నలూరులో రూ.23.95 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండలంలోని వనిపెంట పంచాయతీ పోతిరెడ్డిపల్లె వద్ద రూ.18లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, స్థానిక నాయకులు అన్నలూరు సర్పంచ్ ఎం.శ్రీనివాసులరెడ్డి, వనిపెంట సర్పంచ్ గౌస్ లాజమ్, గల్లా నరసింహారెడ్డి, అచ్చుకట్ల కరీముల్లా, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సీర్ల గంగమ్మ, ఏపీఐఐసీ డైరెక్టర్ డి.గంగాదర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, మైదుకూరు, ఖాజీపేట ఎంపీపీలు థామస్, అబుబకర్ సిద్దిక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, మైదుకూరు వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, కోఆప్షన్ ట్రాక్టర్ గౌస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కార్యదర్శి ముజాఫర్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు శేషు, వనిపెంట ఎంపీటీసీ ఇర్షాద్, షౌకత్ ఆలీ, అగ్రహారం సింగిల్ విండో చైర్మన్ రాఘవరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా ముజాఫర్

మైదుకూరు : మైదుకూరుకు చెందిన సయ్యద్ ముజాఫర్ వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు కె.సురేష్‌బాబు ఇచ్చిన నియామక పత్రాన్ని సోమవారం మైదుకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి చేతుల మీదుగా ముజాఫర్ అందుకున్నారు. తనకు పార్టీ జిల్లా కార్యదర్శి పదవి లభించేందుకు కృషి చేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డిలకు ఈ సందర్భంగా ముజాఫర్ ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, మైదుకూరు మైనారిటీ నాయకుడు ఖలీల్ తదితరులు ఈ సందర్భంగా ముజాఫర్‌ను అభినందించారు. ముజాఫర్, ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, శెట్టిపల్లె నాగిరెడ్డిలను గజమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

రూ.12 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని తప్పెట చిన్న సుబ్బారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.12 లక్షలు ఆర్థిక సహాయాన్ని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అందజేశారు. తనకు వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయాన్ని అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా చిన్న సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ రూ.3లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఆరోగ్యశ్రీని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచారన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురికి వైద్యానికి అయిన ఖర్చును సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరు చేసిందన్నారు.

బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలి


మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

ప్రొద్దుటూరు : రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు సీట్లు కేటాయించాలని బీసీ సంఘాల నాయకులు బొర్రా రామాంజనేయులు, గొర్రె శ్రీనివాసులు, చెన్నా సరళా దేవి పేర్కొన్నారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నాయకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారే తప్ప రాజ్యాధికారాన్ని అందించడం లేదన్నారు. నామినేటెడ్ పోస్టులకు పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది బీసీ నాయకులు సమర్థవంతంగా ఉన్నారని, అన్ని రాజకీయ పార్టీ నాయకులు వారికి సీట్లు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే రాజ్యాధికారం పొందుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలనే ఎమ్మెల్యేగా గెలిపించేందుకు అందరూ ఒకతాటిపైకి వచ్చారన్నారు. పట్టణంలో ఈనెల 18న బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని, పలు ప్రాంతాలకు చెందిన బీసీ సంఘాల ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ కులాల నాయకులు జింకా మర్కండేయ, వెంకటరమణరాజు, పలుకులాలకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, అధికారులు

రాజుపాళెం : జొన్న పంట సాగు చేసిన రైతులంతా జొన్నలు కొనుగోలు కేంద్రంలో అమ్ముకుని.. ఆ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని టంగుటూరు గ్రామంలో సోమవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు గౌతమ్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి శివరామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా జొన్నలు రూ.2,400 ఉండగా, ప్రభుత్వం రూ.3,180తో కొనుగోలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సివిల్ టెక్నికల్ అధికారి మణికంఠ, పర్లపాడు వీఏఏ గణేష్‌కళ్యాణ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చియ్యపాడు పంచాయతీ అభివృద్ధికి కృషి


ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి పూలమాల వేసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఓబులేసు, వైఎస్సార్‌సీపీ నాయకులు

చాపాడు : చియ్యపాడు పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఇన్‌చార్జి సర్పంచ్ ఓబులేసు పేర్కొన్నారు. మండలంలోని చియ్యపాడు గ్రామ సచివాలయం వద్ద సోమవారం ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఓబులేసు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మహబూబ్ బీ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఓబులేసు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సర్పంచ్ మాట్లాడుతూ.. పంచాయతీలో తాగునీటి సమస్య ఉందని దీనిని పరిష్కరించి గ్రామంలోని ప్రతి కుటుంబానికి తాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటానన్నారు. పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, మాజీ జెడ్పీటీసీ బాల నరసింహారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని చియ్యపాడు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచ్ ఓబులేసు సోమవారం కలిశారు. తాను సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడం పట్ల తనకు సహకారం అందించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నాగిరెడ్డిని ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మండల సమావేశం

గోపవరం : మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రమణ్యం తెలిపారు. ఎంపీపీ ధనలక్ష్మి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరు కావాలన్నారు. అలాగే అన్నిశాఖల అధికారులు ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. అధికారులు ఎవరైనా గైర్హాజరైతే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

15న మండల సమావేశం

పోరుమామిళ్ల : ఈనెల 15న ఉదయం 10.30 గంటలకు పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీపీ తహసిన్ అధ్యక్షతన జరుగనున్న సమావేశంలో మండలంలోని అన్ని శాఖల పనితీరుపై సమీక్ష ఉంటుందన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి చర్చ ఉంటుందన్నారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్, సర్పంచులు సకాలంలో హాజరు కావాలన్నారు.

నేడు బహిరంగ సభ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పెన్నానగర్‌లోని భారత్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు నిర్మూలిద్దాం – ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే అంశంపై బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జమా అతె ఇస్లామి హింద్ పట్టణాధ్యక్షుడు షఫీవుల్లా, మీడియా కార్యదర్శి షరీఫ్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జమా అతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

అట్లూరు : రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టరు రొండా మల్లికార్జునరెడ్డి తోటలో సిద్ధం–మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని మన నాయకులు, కార్యకర్తలు బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. ఆయా కుటుంబాలకు టీడీపీ హయాంలో ఎంతమేర లబ్ధి చేకూరింది... మన ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ఎంత మేర లబ్ధి చేకూరింది వారికి వివరించాలన్నారు. మన ముఖ్యమంత్రి జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఓటర్లకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవ రెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలముని రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మణ్యం మల్లికార్జున రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, కుంభగిరి ఎంపీటీసీ గంగయ్య, రెడ్డిపల్లి సర్పంచ్ నాగం నరసారెడ్డి, కామసముద్రం సర్పంచ్ ఆర్వీ సుబ్బారెడ్డి, వేములూరు సర్పంచ్ ముడమాల గోవర్ధన్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నసూరారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పెంచల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే పథకంలో నమోదు కావాలి

బద్వేలు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకంలో మున్సిపాలిటీ పరిధిలో మలమురుగు, సెప్టిక్‌ట్యాంక్ శుభ్రపరిచే కార్మికులు వెంటనే నమోదు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎం.క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆయన చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల జీవన భద్రత, మెరుగైన ఉపాధి కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. సంబంధిత పనిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా నిమగ్నమైన కార్మికులు ఈ నెల 14వ తేదీలోపు తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. పథకంలో నమోదైన వారికి ప్రభుత్వం నుండి ప్రత్యేక సదుపాయాలు, ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా రెట్టింపు వైద్య సహాయంతో పాటు వారి పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఏపీ యూఈఈయూ ఆవిర్భావ దినోత్సవం

బద్వేలు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ (1104) 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం బద్వేలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని సబ్ డివిజన్ కార్యాలయం వద్ద శిలాఫలకం ఏర్పాటు చేసి యూనియన్ జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా యూనియన్ ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం.వి.రమణ, డిస్కమ్ సలహాదారుడు ప్రభుదాస్‌లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిస్కమ్ కార్యనిర్వాహక అధ్యక్షులు క్రిష్ణమూర్తి, ప్రాంతీయ అధ్యక్షులు బర్నబాస్, కార్యదర్శి పురుషోత్తం, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వీరకేశవ రెడ్డి, సుభాష్ చంద్ర, బద్వేలు, మైదుకూరు, పోరుమామిళ్ల ప్రాంతాలకు చెందిన యూనియన్ సభ్యులు, బద్వేలు సబ్ డివిజన్ యూనియన్ నేతలు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించాలి


ప్రొద్దుటూరు క్రైం : రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బైక్‌లు, కార్లలో తిరిగే విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్టీఓ మురళీధర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన విద్యార్థులు లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమన్నారు. అతి వేగం ప్రమాదకరమని, హెల్మెట్ లేకుండా బైక్‌లు నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం మల్లికార్జునరెడ్డి, ఎంవీఐ నారాయణ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు నరహరిపురం విద్యార్థి


రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చాపాడు: మండలంలోని నరహరిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.చరణ్ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కేఎల్ నరసింహశాస్త్రి తెలిపారు. ఈ నెల 10, 11వ తేదీలలో బద్వేలులో జరిగిన ఇన్‌స్పైర్ పోటీలలో గైడ్ టీచర్స్ సురేంద్రబాబు, బి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న టి.చరణ్ 'ఈ–కేర్ ఫుడ్ స్టోరేజ్ ఫర్ గోడౌన్స్' అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. మార్చి నెలలో చిత్తూరులో జరిగే రాష్ట్ర పోటీలలో టి.చరణ్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థి చరణ్‌ను హెచ్‌ఎం నరసింహశాస్త్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్నికల ప్రచారానికి తరలి రండి


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : ఈనెల 15 నుంచి నిర్వహించనున్న ఎన్నికల ప్రచారానికి అందరూ తరలి రావాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. స్థానిక కూరగాయల మార్కెట్‌లో సోమవారం సాయంత్రం ఆయన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నిర్వహించే ఈ ప్రచారానికి అందరూ రావాలని కోరారు. రామేశ్వరం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని తెలిపారు.

కుంభాభిషేక మహోత్సవాలు

బద్వేలు అర్బన్ : స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీదుర్గాదేవి సమేత మల్లేశ్వరస్వామి నూతన బ్రహ్మసూత్ర శివలింగ ప్రతిష్ట, ఉత్సవమూర్తుల సంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 7 నుండి గణపతిపూజ, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశస్థాపన, లలితాసహస్రనామ హోమం నిర్వహించి సాయంత్రం అంకురార్పణ, జలాధివాసం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దర్శి సుబ్బరాజ, నాగభూషణం, పబ్బతి చంద్రశేఖర్, అశోక్‌కుమార్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

దుకాణాలు ముందుకు పెడితే చర్యలు

బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని దేవాలయం ముందు ఉన్న దుకాణాలు భక్తులకు ఇబ్బందికరంగా రోడ్డు వరకు ముందుకు పెడితే చర్యలు తీసుకుంటానని ఎస్ఐ విద్యాసాగర్ అన్నారు. సోమవారం బ్రహ్మంగారిమఠం ముందు ఉన్న రెండు వైపులా ఉండే దుకాణాలను పోలీసులు పరిశీలించారు. ఇప్పటికే భక్తులకు ఇబ్బందికరంగా ముందుకు వచ్చిన దుకాణాలను వెనక్కు సర్దుకోవాలని హెచ్చరికలు జారీ చేశామని, నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ముందుకు వచ్చిన ప్రతి దుకాణాన్ని వెనక్కు పెట్టుకోవాలని లేకుంటే చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

ఘన నివాళి

చాపాడు: మండలంలోని చిన్నగురువళూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గీయుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి(45) ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి చిన్నగురువళూరు గ్రామానికి వెళ్లి ప్రతాప్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఈయనతో పాటు ఎంపీపీ లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరయ్యారు.

కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేసేందుకు బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ఎస్‌బీ ఫంక్షన్ హాలులో బద్వేలు మున్సిపాలిటీ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రతిఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో సీఎంగా వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరా రు. మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, అల్లాబకాష్, కేశవరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వా మి, సాయి క్రిష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా శ్రీరాములు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.